بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

సంపుటి 1

సంచిక 8

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

The Weekly BADAR Qadian TELUGU

www.akhbarbadarqadian.in

20 రజబ్ 1437 హి.ఖ, 28 షహాదత్ 1395 హి.శ, 28 ఏప్రిల్ 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువిునీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

---

నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బీ ప్రవక్త, వీరి పేరు ముహమ్మద్ (స.అస). (వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్ధ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసినివిధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను.

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

---

అల్లాహ్ తాలా సంతుష్ఠ స్వభావంతుడైనందున అతడు స్వతంత్రుడు, అతను తెలుపుకున్నట్లు " ఇన్న అల్లాహ్ ఘనియున్ అనిల్ ఆలమీన్" (ఆలే ఇమ్రాన్;97), మరియు "వల్లజీన జాహదు ఫీనా లనహదియన్న హుం సుబులనా" (అల్ అన్‌కబూత్;70), అనగా అల్లాహ్ తాలా ప్రపంచము మొత్తంపై స్వతంత్రము కలవాడు. మరియు ఏవరైతే మా మార్గమును అన్వేషించెదరో, మరియు మమ్ము పొందవలెనని చివరి స్థాయి వరకు ప్రయత్నించెదరో, వారి కొరకు మా మార్గమును బహిర్గతపర్చుటయే మా సృష్టి ధర్మము. అందుకే అల్లాహ్ మార్గములో అందరికన్న ముందు ప్రవక్తలే త్యాగం చేయుదురు. ప్రతి ఒక్కరు తమ కొరకు ప్రయత్నాలు కొనసాగించెదరు, కాని ప్రవక్తలు ఇతరుల కొరకు ప్రయత్నాలు చేయుదురు. ప్రజలు నిద్రించెదరు, కాని ప్రవక్తలు వారి కొరకు మొల్కొందురు. ప్రజలు హాస్యించెదరు, కాని ప్రవక్తలు వారి కొరకు దు:ఖించెదరు. అంతేగాకా ప్రపంచ విముక్తి కొరకు అన్ని రకాల కష్టాల భారంను సంతోషంతో తమపై వేసుకొని సహించెదరు. దేవుడు ఏదో ఒక విధముగా తన తెజస్సును చూపినచో దేవుడు ఉన్నాడని ప్రజలకు నిదర్శనం లభించునని మరియు అనేకుల హృదయాలలో అతని ఉనికి, అతని దైవత్వం స్థిరపడినచో తద్వారా వారు విముక్తి పొందెదరని వారు వీటన్నింటిని సహించుచున్నారు. అదే విధముగా వారు ప్రాణశత్రువుల శ్రేయస్సు కోసం ప్రాణాలను అర్పించుటకు సిద్దపడుదరు. వారి బాధలు ఎప్పుడైతే అధిక స్థాయికి చేరునో, వారి బాధలనుండి ఆర్తనాధాలు ఆకాశంను మిన్నంటునో (ప్రజల విముక్తి కొరకు) అప్పుడు అల్లాహ్ తాలా తన రూపపు మెరుపును చూపించును. మరియు చాలా బలమైన ఆధారాలతో తన ఉనికిని, తన ఏకత్వంను ప్రజలపై బహిర్గతం చేయును. దైవారాధన, దైవానుగ్రహపు సిరి సంపదలు ప్రవక్తల వలనే ప్రపంచానికి లభించును, ప్రవక్తలు లేకుండ ఇది సాధ్యము కాదనుటలో ఎలాంటి సంశయం లేదు. ఈ విషయంలో అందరికన్న ఉన్నతమైన ఉదాహరణను మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిరి. దుర్గంధముపై స్థిరపడిన ఒకజాతిని ఆ దుర్గంధము నుండి వేరుచేసి ఉధ్యానవనంనకు చేర్చిరి. ఆధ్యాత్మిక ఆకలి దప్పికలతో అల్లాడుచు మరణించే వారిఎదుట అతి మధురమైన, కమనీయమైన ఆధ్యాత్మిక అన్న పాణియాలను వడ్డించిరి. అనాగరిక స్థితిలో గలవారిని నాగరికులుగా, నాగరికుల నుండి సంస్కారవంతులుగా తీర్చిదిద్దిరి. సంస్కారవంతుల నుండి సంపూర్ణ మానవులుగా పరివర్తింప జేసిరి. వారికి చూపిన నిదర్శనాలలో దైవంమే వారికి కనిపించినది. అంతేగాకా వారిని ఎంతటి మార్పునకు ప్రోత్సహించారనగా వారు దైవదూతలతో కరచాలము చేయసాగిరి. ఇంతటి ప్రభావం మరే ఇతర సమాజీకులకు వారి వారి ప్రవక్తల ద్వారా బహిర్గతం కాలేదు. ఎందుకనగా వారితో సహవాసం చేయువారిలో లోపం గలదు. అందుకే నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బీ ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్ధ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. × విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను. అనుగ్రహములన్నింటికి వారు ఒక్కరే మూలాధారము, వారి ఘనతను స్వీకరించకుండానే ఏవరైన ఏదైన ఘనతను గూర్చి వాగ్దానం చేసినచో అట్టి వ్యక్తి మానవుడు కాకుండ షైతాన్ సంతానమగును. ఎందుకనగా అన్ని రకాల ఘనతలు వారికి మాత్రమే ప్రత్యేకించబడినాయి. మరియు అన్ని రకాల వివేకముల సంపధంతయు వారికే సమర్పించ బడినది. వారి నుండి ఆ సంపధను పొందనివారు సదా దురదృష్టవంతులు, వారి ఎదుట మనము ఎంతటి వారము, వారి స్థాయి ముందు మన స్థాయి ఎంతటిది. ఆ ప్రవక్త నుండే మనము స్వచ్ఛమైన దైవారాధనను పొందినామని ఒకవేళ అంగీకరించనిచో మనము ఆ అదృష్ఠమును తిరస్కరించినవారము అగుదుము. అంతర్యామి అయిన పరమాత్ముని ఆనవాళ్ళను కూడ మనము ఈ సందేశహరుని ద్వారానే, వారి తెజస్సు ద్వారానే తెలుసుకొంటిమి. మరియు దేవుని సంభాషణలను, సత్యస్వప్నాలను వేటిద్వార మనకు అతని రూపం కనిపించునో వాటిని కూడ మనము ఈ పూజ్యునీయులైన ప్రవక్త ద్వారనే పొందినాము. ఆ విశిష్ఠమార్గదర్శకుడి వెలుగులు సూర్యకిరణాల వలే మనపై విరజిమ్మును. ఆ వెలుగులకు భిన్నముగా నిలిచి ఉన్నంత వరకు మనము కూడ ప్రకాశించగలము.

×ఆశ్చర్యకర విషయము ఏమనగా ప్రపంచము అంత మొందుటకు సిద్దముగా ఉన్నాకాని ఈ సంపూర్ణ సందేశహరుని దాతృత్వపు కిరణాలు నేటికి అంతరించి పోలేదు. ఒకవేళ దేవుని పవిత్ర గ్రంధము ఖుర్‌ఆన్ షరీఫ్ అడ్డుకోనిచో నేటి వరకు ఆకాశంపై శరీరంతో సజీవంగా ఉన్న ప్రవక్త కేవలం వీరేనని, ఈ ప్రవక్తను గూర్చియే మనము గర్వముగా కొనియాడేవారము. ఎందుకనగా మనము వారి జీవితపు స్వచ్ఛమైన ఆధారాలను కల్గి యున్నాము, మరియు వారి ధర్మము సజీవమైనది. దానిని అనుసరించేవారు తప్పక సజీవులగుదురు. ఈ మహా పురుషుడి వలనే మనకు సజీవ దైవం లభించును. అల్లాహ్ కూడ వారిని, వారి ధర్మమును, వారి అభిమానంను ప్రేమించునట్లు మేము చూసితిమి. గుర్తుంచుకొనుము! ఈ మహానుభావుడు సజీవంగానే ఉన్నాడు. ఆకాశంపై వీరికి అత్యున్నతమైన స్థానం గలదు. కాని అంతమవు ఈ ప్రపంచపు శరీరంతో గాకుండా అంతమే లేని ఒక నూతన తేజోవంతమైన శరీరంతో సర్వ శక్తి వంతుడైన తన దైవం సన్నిధిలో ఆకాశంపై ఉన్నాడు.

(హఖీకతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి22, పుట 117-119)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

## ఖత్మె నబువ్వత్ గురించి వ్యాపించిన అపోహల నివారణ

అనువాదము: ముహమ్మద్ మీ వలె నున్న పురుషులలో ఎవరికి తండ్రి కారు. వారు అల్లాహ్ ప్రవక్త, సందేశహరులనందరిని ధృవపరచునట్టివారు. అల్లాహ్ సర్వజ్ఞుడు. (అల్ అహ్‌జాబ్:41)

ఈ సూక్తి అనుసారము జగత్ ప్రవక్త, హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం నిస్సందేహముగా ఖాతమున్నబియ్యీన్ అని అహ్మదియ్య జమాఅత్ మొత్తం విశ్వాసము. ఈ విషయములో ముస్లిముల ఒక్క వర్గములో కూడ విభేదము రాలేదు, లేదు, భవిష్యత్తులో కూడ రాదు. కాని పరిశోధించవలసిన విషయమేమనగా ఖాతమున్నబియ్యీన్ అర్థము, భావమేమిటి ? ఖత్మె నబువ్వత్ అనగా వరము అంతమగుటనా లేదా లాభము, వరము కొనసాగుటనా ? ఈ శీర్షిక గురించి అభిప్రాయము తెలుపుట నేటి ఉద్దేశము.

గౌ॥ శ్రో॥ అహ్మదియ్య జమాఅత్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హృదయపూర్వకంగా ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించును. ఖత్మె నబువ్వత్ తిరస్కరణ ఆరోపణ చేయు వ్యక్తి హృదయములోని ఒక కోణములో దొంగ దాగి యున్నాడని మేమతని గురించి నమ్మకముగా చెప్పగలము. ఈ విషయమును దాచిపెట్టుటకు అతను తన హృదయ చీకటిని అహ్మదియ్య జమాఅత్ యెదపై వెదజల్లి సంతృప్తి పడుచున్నాడు. వాస్తవానికి జామిఅ మస్జిద్ ఢిల్లీలో అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం తమ విశ్వాసములను వ్యక్తపరచుచు స్పష్టమైన పదములలో ఇట్లనిరి.

"నేను విస్తారముగా ఈ క్రింది విషయములను ముస్లిముల ముందు ఈ దైవ గృహములో స్పష్టముగా తెలుపుచున్నాను. గౌ॥ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మె నబువ్వత్‌ను నేను విశ్వసిస్తాను. ఖత్మె నబువ్వత్‌ను విశ్వసించని వ్యక్తిని అధర్ముడని, ఇస్లాం నుండి బహిష్కృతుడని భావించెదను."

(తఖ్రీర్ వాజిబుల్ ఈలాన్, తబ్లీఘె రిసాలత్ సంపుటి 2 పుట 44)

ఖత్మె నబువ్వత్‌ను నమ్మరను ఈ భయానక ఆరోపణను ఖండించుచు వారిట్లనిరి.

"మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించమని నాపై, నా జమాఅత్‌పై మోపుచున్న ఆరోపణ ఒక పెద్ద నింద. మేము ఎంత శక్తి, నమ్మకము, జ్ఞానము, అనుభవముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతామో, విశ్వసిస్తామో దాని లక్షల వంతు కూడ ఇతరులు నమ్మరు. వారి స్థాయి ఇది కానే కాదు. ఖాతముల్ అన్బియాలో నున్న వాస్తవము, గోప్యతను అర్థము చేసుకొనే చేసుకోరు. వారు తాత ముత్తాతల నుండి కేవలం ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు, ఖత్మె నబువ్వత్ ఏమిటో, దానిని విశ్వసించే భావమేమిటో తెలియదు. కాని మేము పూర్తి అనుభవముతో (దానిని అల్లాహ్ తాలా బాగుగా ఎరుగును) ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతాము. అల్లాహ్ తాలా ఖత్మె నబువ్వత్ వాస్తవికతను మాకు ఏ విధముగా తెలిపెననగా మాకు త్రాగించిన విజ్ఞాన పానీయముతో మేమొక ప్రత్యేక ఆనందము పొందుతాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప దానిని ఎవరు అంచనా వేయలేరు."

*(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 241, 242)*

ఇంతే కాక వారు ప్రమాణపూర్వకముగా ఈ ప్రకటన చేసిరి.

"నేను అల్లాహ్ గౌరవ, వైభవ సాక్ష్యముగా చెప్పుచున్నాను. నేను విశ్వాసిని, ముస్లిమును. నేను అల్లాహ్ తాలా, అతని పుస్తకములు, అతని ప్రవక్తలు, అతని దేవదూతలను, మరణము తరువాతి జీవితమును విశ్వసిస్తాను. మన ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ ప్రవక్తలలో ఉత్తములు, ఖాతమున్నబియ్యీన్ అని నా విశ్వాసము."

*(అరబ్బీ పంక్తి అనువాదము: హమామతుల్ బుష్రా పుట 8)*

అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల పదములలో అహ్మదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు బహిరంగముగా ఇట్లు డప్పు సాటింపు చేయుచున్నాడు, చేయుచు పోవును.

ہم تو رکھتے ہیں مسلمانوں کا دیں دِل سے ہیں خُدّامِ ختم المرسلیں

మేము ముస్లిముల ధర్మమును పాటిస్తాము. మనస్ఫూర్తిగా మేము ఖత్ముల్ ముర్సలీం సేవకులము

شرک اور بدعت سے ہم بےزار ہیں خاک راہِ احمد مختارؐ ہیں!

అన్యారాధన, దురాచారమును మేము ద్వేషిస్తాము. మేము సర్వాధికారి అహ్మద్ (సల్లం) మార్గ ధూలిమి

تم ہمیں دیتے ہو کافر کا خطاب کیوں نہیں لوگو تمہیں خوفِ عقاب

(ఓ వ్యతిరేకులారా!) మాకు మీరు అవిశ్వాస బిరుదునిస్తారు. మీకు శిక్ష గురించి ఎందుకు భయము లేదు.

కాని విచిత్రము, విపరీత దౌర్జన్యమేమనగా ఇంత స్పష్టమైన, గట్టి ప్రకటనలు, అంగీకారము, ప్రమాణ పూర్వక వ్యాఖ్యానమును లెక్క చేయకుండా గత వంద సం॥ల నుండి వ్యతిరేక విద్యావంతులు అహ్మదియ్య జమాఅత్‌పై "ఖత్మె నబువ్వత్ తిరస్కరణ" బాణములతో విరుచుకుపడుచున్నారు. "తహఫ్ఫుజె ఖత్మె నబువ్వత్" పేరున రాజకీయ నాయకులు, వారు కొనుగోలు చేసిన ముల్లాలు సామాన్య స్వభావము గల ముస్లిముల మనోభావాలను రెచ్చగొట్టడమే కాక ఇస్లామీయ అభిప్రాయములను, సూత్రములను, స్వయముగా తమ విశ్వాసములను అతి నీచము, హీనంగా అవహేళనకు గురి చేసిరి. ఎందుకనగా స్వార్థపరులైన ఈ ముల్లాలు ఒక వైపు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మె నబువ్వత్‌ను ఏ విధముగా నమ్ముతారనగా వారి తరువాత ప్రళయ దినము వరకు ఎటువంటి ప్రవక్త అవతరించడు. ఒక్క శ్వాసలోనే రెండవ వైపు ఒక దొంగ తలుపు తెరిచి ఖత్మె నబువ్వత్ కోటకు రంధ్రము చేసి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే 6 వందల సం॥ క్రితం హజ్రత్ మూసా అలైహిస్సలాం శాసనము తౌరాత్ సేవకు స్వతంత్ర, నేరుగా అల్లాహ్ తాలాతో ప్రవక్తృతవము పొంది, అవతరించిన హజ్రత్ ఈసా అలైహిస్సలాం ముహమ్మదీయ సమాజ సంస్కరణ కొరకు వచ్చెదరని అందురు. వారు ప్రవక్తగా వత్తురు. వారు రెండవ సారి ముహమ్మదీయ సమాజములో ప్రవక్తగా అవతరించినను ఖత్మె నబువ్వత్‌లో ఎలాంటి అభ్యంతరము ఏర్పడదని అందురు. ఇది వ్రతం చెడరాదు-సత్యం మానరాదు అన్నట్లున్నది.

ఈ రెండు విశ్వాసములలో స్పష్టమైన తేడా యుండడమే కాక దీనితో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవమానముతో పాటు వారి స్థాయిలో భేదము ఏర్పడును. నవూజుబిల్లాహ్ హుజూరె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచములో శాశ్వతముగా దైవ అనుగ్రహ చెలిమలను మూసివేసిరి. వారి సమాజము ఉత్తమ సమాజమైనను ఇతర జాతికి చెందిన ఒక ప్రవక్త అవసరము వచ్చెను. వాస్తవానికి పవిత్ర ఖుర్‌ఆన్ హజ్రత్ ఈసా అలైహిస్సలాంను "وَرَسُوۡلًا اِلٰی بَنِیۡۤ اِسۡرَآءِیۡلَ" (ఆలె ఇమ్రాన్:50) అని పేర్కొనెను. వారు ఇస్రాయీల్ సంతతికి మాత్రమే ప్రవక్త. వారు ముహమ్మదీయ సమాజము కొరకు ప్రవక్త కానే కాదు. ప్రత్యేకంగా పవిత్ర ఖుర్‌ఆన్ ఒకటి రెండు కాదు 30 సూక్తులతో హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరణము నిరూపితమైనది. నిజమైన రీతిలో ప్రవక్త ప్రేమికులను ప్రవక్త అవమానితులుగా అపనిందకు గురిచేసే నీచ ప్రయత్నము బదులు మొదట తమ ఆత్మపరిశీలన చేసుకొని ప్రవక్త అవమానితులు మీరా మేమా? తెలుసుకోవాలని మేము ఈ విగ్రహపూరిత ముల్లాలకు చెప్పదలచితిమి. మీరు కేవలం హజ్రత్ ఈసా అలైహిస్సలాంను బ్రతికించి చూపగలరు! వారు జీవించడంతో జమాఅత్ మొత్తం స్వయముగా మరణించును. వంద సం॥ల ఈ వివాదము ఒక్క సారిగా అంతమగును. !!

(8 వ పేజీలోని రెండవ కాలంలో చదువుము)

# జుమా ప్రసంగము

రెండు రోజుల క్రితం మార్చి 23 గడిచినది. అహ్మదియ్య జమాఅత్‌లో ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యత గలదు. ముహమ్మదీయ సమాజముతో లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానమును అల్లాహ్ తఆలా పూర్తి చేసెను. ఇలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తయ్యెను. తద్వారా ఇస్లాం ద్వితీయ ప్రచారము ప్రారంభమయ్యెను.

ఈ రోజుకు గల ప్రాముఖ్యత దృష్ట్యా రెండు రోజుల క్రితం అనేక ప్రాంతాలలో మసీహ్ మౌవూద్ దినోత్సవంను జరుపుకున్నాము. ఈ రోజున సభలను నిర్వహించడం జరుగుతుంది, అనేక చోట్ల నిర్వహించారు కూడ. ఆ సభలలో ఈ రోజుకు గల ప్రాముఖ్యతపై, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును, వారు స్థాపించిన జమాఅత్ ఆవశ్యకతను గూర్చి ఉపన్యసించడంతో పాటు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుతు రావలసిన మసీహ్ మౌవూద్‌ను స్వీకరించి, వారికి శుభసందేశమును అందించే భాగ్యము కల్గినందుకు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు కూడ తెలుపడం జరిగినది.

23 మార్చి పేరున ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొనుచుంటిరి. ఈ శుభాకాంక్షలు మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినామని, వారిని నమ్మి ధర్మ సహాయకులై, ఆయా విశిష్టతలను ప్రపంచములో వ్యాపింపజేయు, మార్గదర్శనము పొందిన ముస్లిములలో మనము చేరినామను ఉద్ధేశముతో తెలుపుకొన్నచో నిశ్చయముగా ఈ శుభాకాంక్షలు తెలుపుటకు, ఈ శుభాకాంక్షలు తెలుపు వారికి హక్కు గలదు, ఇందులోఎలాంటి అభ్యంతరము లేదు. ఇందులో ఎలాంటి దురాచారము లేదు.

ఖిలాఫత్ అడుగులను దాటుటకు ప్రయత్నించకూడదు. ఎవరైనా అలా చేసినచో జారిపడి పోవుదురు.

తమ స్వఅభిప్రాయలను ఇతరులకు అంటగట్టుటకు ప్రయత్నంచకుడు,

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 25 మార్చి 2016 ( 25 అమాన్ 1395 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

రెండు రోజుల క్రితం మార్చి 23 గడిచినది. అహ్మదియ్య జమాఅత్ లో ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యత గలదు. ముహమ్మదీయ సమాజముతో లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానమును అల్లాహ్ తఆలా పూర్తి చేసెను. ఇలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తయ్యెను. తద్వారా ఇస్లాం ద్వితీయ ప్రచారము ప్రారంభమయ్యెను. అల్లాహ్ తఆలా ఈ రోజు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంను మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌గా ప్రకటించుకొనుటకు అనుమతినిచ్చెను. వారు దైవ ఏకత్వమును ప్రపంచములో స్థాపించుటకు నిదర్శనములు, సాక్ష్యములు చూపడమే గాకుండ, ఇస్లాం మత ఆధిక్యతను, ఇతర సర్వ మతాలకు ధీటుగా ఇస్లాంను సంపూర్ణ, పరిపూర్ణ ధర్మముగా నిరూపించవలసి యుండెను. అల్లాహ్ తఆలా చివరి సందేశహరులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను హృదయములో నింపవలసి యుండెను.

మసీహ్ మౌవూద్ జమాఅత్‌ను స్వీకరించిన మనము ఎంతో అదృష్టవంతులము. అంతేగాకా ఈ రోజుకు గల ప్రాముఖ్యత దృష్ట్యా రెండు రోజుల క్రితం అనేక ప్రాంతాలలో మసీహ్ మౌవూద్ దినోత్సవంను జరుపుకున్నాము. ఈ రోజున సభలను నిర్వహించడం జరుగుతుంది, అనేక చోట్ల నిర్వహించారు కూడ. ఆ సభలలో ఈ రోజుకు గల ప్రాముఖ్యతపై, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును, వారు స్థాపించిన జమాఅత్ ఆవశ్యకతను గూర్చి ఉపన్యసించడంతో పాటు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుతు రావలసిన మసీహ్ మౌవూద్‌ను స్వీకరించి, వారికి శుభసందేశమును అందించే భాగ్యము కల్గినందుకు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు కూడ తెలుపడం జరిగినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించుట ఒక వైపు ఆనందము, కృతజ్ఞతకు కారణము కాగా మరో వైపు బాధ్యతలు కూడ గలవని మనము గుర్తుంచుకోవలెను. కనుక మనము ఆయా బాధ్యతలను గుర్తించుటకు, వాటిని నిర్వర్తించుటకు కూడ శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది.

మన బాధ్యతలేమిటి ? హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఏ ఏ కార్యముల కొరకు అవతరించిరో వాటిని ముందుకు కొనసాగించుటయే మన బాధ్యతలు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి క్రొత్త భూమి, క్రొత్త ఆకాశమును నిర్మించువారిలో మనము పరిగణింపబడుదుము. ఆ బాధ్యతలను అర్థము చేసుకొనుటకు అనగా వారి అవతరణ ఉద్ధేశములేమిటి? వాటిని మనము ఎంత వరకు అర్థము చేసుకున్నాము, ఎలా అవలంభించు చున్నాము, వాటిని ముందుకు నడిపించుటకు ఏ పాత్ర పోషించినాము, లేదా పోషించుచున్నామో తెలుసుకొనుటకు మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) విధానంనే అనుసరించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక చోట ఇట్లనిరి.

నన్ను దేవుడు పంపినా కార్యము ఏమనగా దేవుడు, దేవుని సృష్టి మధ్య ఏర్పడిన అంతరమును దూరము చేసి ప్రేమ, ఆప్యాయత బంధమును మరల స్థాపించుట. రెండవ విషయము ఏమనగా సత్యమును బహిర్గతపరచి ధార్మిక యుద్ధములను అంతము చేసి శాంతికి పునాదులు వేయుట. మరొకటేమనగా ప్రపంచ దృష్టిలో కనుమరుగైన మత సత్యములను బహిర్గతపరచుట. నాలుగవ విషయమేమనగా మానసిక అంధకారముల క్రింద నలిగిపోయిన ఆధ్యాత్మికత ఉదాహరణను చూపుట. దేవుని శక్తులు మానవునిలో ప్రవేశించి ప్రార్థన ద్వారా ప్రత్యక్షమగు వాటిని కేవలం మాటలతో కాక ఆచరణలో చూపుట. అన్నిటి కంటే మించిన విషయమేమనగా అన్యారాధనతో కలుషితము కాని స్వచ్ఛమైన, ప్రకాశించు దైవ ఏకత్వము శాశ్వత మొక్కను మరల జాతిలో నాటుట. ఇదంతా నా శక్తితో కాక భూమ్యాకాశానికి అధినేత అయిన దేవుని శక్తితో సంభవించును.

కావున ఈ పంక్తిలో ఈ కాలమునకు అవసరమున్న ఏడు ప్రాథమిక, ముఖ్య విషయములు తెలుపబడెను. వాటిని సారాంశముగా ఈ పంక్తిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తెలిపిరి. నన్ను ఈ కార్యము కొరకు అల్లాహ్ తఆలా పంపినాడని వారన్నప్పుడు వారిని నమ్మినవారు ఆ విషయములను తమలో పుట్టించుకొని ఇస్లాం అందమైన, సజీవ ధర్మమని ప్రపంచానికి చూపవలెనని దీని అర్థము. మన ప్రథమ కర్తవ్యమేమనగా అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకొని దానిని దృఢపరచవలెను. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త, అతని ధర్మముతో సంబంధము, ప్రేమ, వినమ్రతలో ముందుకు వెల్లవలెను. మసీహ్ మౌవూద్ (అ) అవతరించగానే ధార్మిక యుద్ధములు

అంతమైనవని ప్రపంచానికి చాటిచెప్పుము. ఇదొక ఉద్దేశము. ప్రపంచాన్ని ఒక్క జాతిగా మార్చుటకు ఆ౹హ౼్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ఈ దాసుడినే అల్లాహ్ తఆలా సర్వ సందేశహరుల రూపంలో పంపెను. వారి లక్ష్యము ప్రకారము ఇస్లాం అందమైన బోధన, దాని సత్యమును మనము ప్రపంచానికి స్పష్టము చేయవలెను. ఇందుకు మనము మన కర్మలను ఉదాహరణగా చూపవలెను. ఆధ్యాత్మికతలో ముందడుగు వేయు ఆదర్శములను మనము స్థాపించవలెను. తమ మానసిక కోరికలను దూరము చేయవలెను. తన విధేయులైన దాసుల, తాను ఎన్నుకొనిన వారి దుఆలను గతములో విని, సమాధానమిచ్చినట్లే నేడు కూడ దేవుడు విని సమాధానమిచ్చునని ప్రపంచానికి చూపించవలసిన అవసరము గలదు. తన స్వచ్ఛమైన దాసుల హృదయములను తృప్తిపరచును. దేవుడు ఒక్కడే, ప్రతి వస్తువు నాశనమగును, అంతమగును, కేవలం అతని ఉనికి మాత్రమే ఆది నుండి యున్నది, సదా యుండునని మనము ప్రపంచానికి చెప్పవలెను. అందుకే కేవలం ఏకేశ్వరుడు, సదా యుండువానితో సంబంధము ఏర్పర్చుకోవడంలోనే ప్రయోజనం గలదు.

23 మార్చి దినోత్సవము మనము జరుపుకుంటున్నప్పుడు హ౼్రజత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రపంచములో ఏ విషయములను ఆచరింపజేయుటకు చేయుటకు వచ్చిరో ఆ విషయములను మనము మనలో పుట్టించుకున్నామా? లేదా? ఆ విప్లవమును తమలో ఏర్పరచుకొనుటకు ప్రయత్నించుచున్నామా ? లేదా? అని కూడ సమీక్షించుకోవలెను.

అనేక చోట్ల హ౼్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ అవతరణ ఉద్దేశమును, ఆవశ్యకతను క్లుప్తంగా తెలిపినారు. వారి కొన్ని పంక్తులను ప్రవేశపెట్టెదను. ఒక సందర్భమున వారిట్లనిరి. ఇప్పుడున్న సర్వ ధర్మములలో దేవుని ఇష్టము ప్రకారమున్న, పవిత్ర ఖుర్ఆన్ పరిచయం చేసిన ధర్మమే నిజమైనది. స్వర్గములో ప్రవేశించుటకు

*లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్*ద్వారము మాత్రమే గలదు.

(మల్ఫూజాత్, సంపుటి2, పుట 132, ఎడిషన్ 1985, లండన్)

మరో సందర్భమున ఇట్లనిరి.

నా అవతరణ ముఖ్య, ప్రాథమిక ఉద్దేశమేమిటో మనస్ఫూర్తిగా వినుము. ఇస్లాం పునరుజ్జీవము, ధృవీకరణ నా అవతరణ ఉద్దేశము. క్రొత్త శాసనము నేర్పుటకు, క్రొత్త ఆదేశములిచ్చుటకు లేదా నూతన గ్రంథము అవతరించుటకు నేను వచ్చినానని భావించకూడదు. అలా కానేకాదు. ఎవరైన అలా ఆలోచించినచో నా దృష్టిలో అతడు పరమ దుర్మార్గుడు, ధర్మ భ్రష్టుడు. ఆ౹హ౼్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై శాసనం, ప్రవక్తృత్వము అంతమైనది. ఇప్పుడు ఎలాంటి శాసనము అవతరించదు. పవిత్ర ఖుర్ఆన్ సర్వోన్నత గ్రంథము. ఇందులో ఇప్పుడిక ఒక్క ఒత్తు లేదా సున్నాను కూడ తగ్గించే, చేర్చే ప్రసక్తే లేదు. కాని ఆ౹ హ౼్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభములు, ప్రయోజనములు, పవిత్ర ఖుర్ఆర్ బోధన, మార్గదర్శన ఫలములు అంతము కాలేదనే విషయము కూడ సత్యము. అవి ప్రతి కాలములో నూతనొత్తేజంను కల్గియుండును. ఆయా ప్రయోజనములు, శుభముల నిరూపణ కొరకు అల్లాహ్ తాలా నన్ను పంపెను. నేడు గల ఇస్లాం పరిస్థితులు ఎ ఒక్కరి నుండి గుప్తంగా లేవు, అన్ని రకాల బలహీనతలకు, క్షీణదశలకు ముసల్మానులు చేరుకున్నట్లు, అన్ని రంగాలలో వారు దిగజారుతున్నారనే విషయాలను అందరు స్వీకరించినారు. వారి మాటలకు చేతలకు ఏ మాత్రం పోలికలు లేవు. ఇస్లాం నిస్సహాయ స్థితికి చేరుకున్నది. ఇలాంటి పరిస్థితులలో ఇస్లాంకు చేయుతనిస్తు, దానిని ఆధరించుటకై తన వాగ్దానం ప్రకారం అల్లాహ్ తాలా నన్ను పంపెను. అందుకు గల కారణంను తానే వివరిస్తు " ఇన్నా నహనూ నజ్జల్‌నజ్జిక్ర వ ఇన్నా లహు లహాఫిజూన్" (అల్ హజర్, 10) అనగా మేమే ఈ గ్రంథమును అవతరింప జేసినాము, మేమే దీనిని కాపాడుకొందుము. అనగా పవిత్ర ఖుర్ఆన్ రక్షణను, దాని బోధనలను వ్యాపిపంజేయు బాధ్యతను అల్లాహ్ తాలాయే తీసుకున్నాడు. అందుకే ఆ లక్ష్య సాధన కొరకు మసీహ్ మౌవూద్‌ను పంపించడం జరిగినది,

వారు (అ.స) మరల ఇలా తెల్పిరి. ఒకవేళ ఈ సమయంలో ఇస్లాంకు సహకారం అందించి, దానికి తోడై నిలచి, దానిని రక్షించనిచో మరే సమయంలో దానిని రక్షించుటకు అతడు వచ్చును?. ఈ పద్నాలుగు వందల సంవత్సరముల తరువాత నేడు కూడ బదర్ వాతవరణంను తలపించుచున్నది. దీనిని గూర్చియే అల్లాహ్‌తాలా ఈ విధముగా తెలిపెను. " వలకద్ నసర కుముల్లాహ్ బిబదరిన్ వ అనంతుమ్ అజిల్లత్" ( ఆలే ఇమ్రాన్,124) బదర్ యుద్ధంలో మీరు బలహీనులైనప్పుడు అల్లాహ్ తాలా మీకు సహాయం చేకూర్చినాడు. అనగా వాస్తవానికి ఈ సూక్తిలో కూడ ఒక భవిష్యవాణి దాగి యున్నది. అనగా పద్నాలుగు వందల సంవత్సరముల తరువాత ఇస్లాం క్షీణదశకు, నిస్సహాయ దశకు చేరుకొనును. ఆ సమయంలో అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం ఇస్లాంకు సహాయం అందించును. కావున అతడు సహాయం చేసినాడని మీరు ఎందుకు ఆశ్చర్యపోవుచున్నారు? నా పేరు దజ్జాల్, మోసకారుడని పేరు పెట్టినందుకు మరియు నాపై అభాండాలు వేయుచున్నందుకు నాకు ఎలాంటి బాధ లేదు, ఎందుకనగా ఏవిధముగానైతే నాకన్న పూర్వము గడిచిన అవతారులుతో ప్రవర్తించిన విధముగా నాతో కూడ వీరు ప్రవర్తించవలసి యున్నది. ఈ విధముగా నేను కూడ ప్రాచీన సాంప్రధాయంలో భాగస్వామిని కాగాలను.

(మల్ఫూజాత్, సంపుటి8, పుట245-246, ఎడిషన్ 1985, లండన్)

మరో సందర్భమున హ౼్రజత్ మసీహ్ మౌవూద్ (అ) తమ అవతరణ ఉద్దేశములను ప్రస్తావించుచూ ఇట్లనిరి.

నా అవతరణ ఉద్దేశములు రెండు. ముస్లిములలో నిజమైన నిష్ఠాపరత, పవిత్రతను ఏర్పర్చుట. అల్లాహ్ దృష్టిలో నిజమైన ముస్లిములుగా మార్చుట. క్రైస్తవుల సిలువకు అపజయము చేకూర్చుట, వారి కృత్రిమ దేవున్ని కనిపించకుండా చేయుట. ప్రపంచము అతన్ని పూర్తిగా మర్చిపోయి ఏకేశ్వరుని మాత్రమే ఆరాధించునట్లు చేయుట, నా ఈ ఉద్దేశములను చూచి వీరు నన్ను ఎందుకు వ్యతిరేకించుచున్నారు. గుర్తుంచుకొనుము ! ఏ కార్యము మోసపూరిత స్వభావంతో, ప్రపంచపు చెడు జీవితంతో ప్రారంభమగునో చివరికి ఆ కార్యం విష వలయంలో చిక్కుకొని స్వయంగా నాశనం అగును. మోసకారుడు ఏనాడైన విజయం పొందగలడా? " ఇన్నా అల్లాహ్ లా యహది మన్ హువా ముస్రిఫ కజ్జాబ్" ( అల్ మూమినూన్, 29) అనగా హద్దులు మీరిన వారికి, అసత్యమాడువారికి అల్లాహ్ తాలా ఏనాడు సాఫల్యమును చేకూర్చదు. మరల ఇలా తెల్పెను; అసత్యుడు నాశనం అగుటకు అతని అసత్యమే చాలును. కాని ఏ కార్యములైతే అల్లాహ్ తాలా మహత్వంతో, అతని ప్రవక్తల శుభములతో కార్యరూపం దాల్చి, ఆధారంగా నిలుచునో, అంతేగాకా స్వయంగా అల్లాహ్ తాలాయే తన హస్తముల ద్వారా ఆ కార్యమును తలపెట్టినచో, మరల దానిని దేవదూతలే రక్షించుచున్నచో, ఏవరు దానిని చెరిపివేయగలరు?. గుర్తుంచుకొనుము! నా సంస్థ పూర్తిగా సుద్ధ వ్యాపారమైనచో ఇది నామ రూపములు లేకుండ పోవును. కాని దేవుని నుండే అయినచో నిశ్చయముగా ఇది అతని వైపునదే. ప్రపంచమంతయు దీనిని వ్యతిరేకించినను ఇది పెరుగును, వ్యాపించును, దేవదూతలు దీనిని రక్షింతురు. *(ఇన్షాఅల్లాహ్)* ఒక వేళ ఒక్క వ్యక్తి కూడ నాతో లేనిచో, ఎవ్వరు సహకరించకున్నను ఈ సంస్థ సఫలమగునని నేను నమ్ముచున్నాను. వ్యతిరేకతను నేను పట్టించుకోను, అంతేగాకుండ నేను వ్యతిరేకతను కూడ నా అభివృద్ధికి మూలంగానే భావించుచున్నాను. దేవుని ప్రవక్తలు, అవతారులు ప్రపంచమునకు వచ్చినప్పుడు ప్రపంచీకులు నిశబ్దముగా వారిని స్వీకరించిననట్లు చరిత్రలో ఎక్కడ లేదు. ఈ ప్రపంచం చాలా విన్నూతనమైనది. మానవుడు ఎంత పరిశుద్ధుడైనను ప్రపంచీకులు అతనిని వెంబడించడం వీడరు. వారు అభ్యంతరాలు వ్యక్తపరుస్తూనే ఉంటారు.

( మల్ఫూజాత్, సంపుటి8, పుట 148, ఎడిషన్ 1985, లండన్)

నేడు 127 సం॥ల తర్వాత కూడ అల్లాహ్ సహాయములు హ౼్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ వెంట యున్నాయి, ఈ సంస్థ అల్లాహ్ కృపానుసారము ప్రగతి చెందుచున్నట్లు మనము చూచుచున్నాము. కనుక మన స్థితులలో పవిత్ర మార్పు కల్పించుకొని హ౼్రజత్ మసీహ్ మౌవూద్ (అ) లక్ష్యసాధనములను నెరవేర్చుటలో తమనుతాము సహాయకులుగా చేసుకొనుట మన కర్తవ్యము. మరియు వారి అవతరణ ఉద్దేశము మూలంగా వారిని విశ్వసించే వారికి లభించవలసిన శుభములో మనము కూడ భాగము పొందవలెను. లేనిచో వారు చెప్పినట్లు మనలోని ఎవరి అవసరము కూడ వారికి లేదు. అల్లాహ్ తఆలా స్వయముగా దేవదూతల ద్వారా వారికి సహకరించి వారి సంస్థకు ప్రగతిని అందిచవచ్చును, అందించును.

మరోక చోట తమ అవతరణ ఉద్దేశమును ప్రస్తావించుచు వారిట్లనిరి.

"గుప్త నిధులను ప్రపంచముపై బహిర్గత పరుచుటకు, ప్రకాశించుచున్న వజ్రముల స్వభావం గల వారిపై చల్లిన విమర్శల బురద నుండి వారిని పరిశుభ్రపరిచి, వారి పరిశుద్ధతను నిరూపించుటకు దేవుడు నన్ను పంపెను. ప్రతి దుష్ట శత్రువు విమర్శ వలన పవిత్ర ఖుర్ఆన్ గౌరవమునకు కల్గిన మరకను పవిత్రము, పరిశుభ్రము చేయుటకై దేవుని ప్రకోపము ఉద్రేకములో ఉన్నది. ఇటువంటి స్థితిలో వ్యతిరేకులు కలముతో మాపై దాడి చేయదలచిరి, చేయుచున్నారు. కావున ఇట్టి పరిస్థితులలో మనము వారితో జగడమాడుటకు సిద్ధమగుట ఎంతో అవివేకమగును. ఎవరైనా ఇట్టి పరిస్థితులలో ఇస్లాం నామమున యుద్ధ ప్రాతిపథకంలో సమాధానమిచ్చుటకు సిద్ధమైనచో, అతడు ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్నాడని నేను మీకు స్పష్టముగా తెలుపుచున్నాను. అనవసరముగా, నిరర్ధకముగా ఖడ్గము ఉపయోగించుట ఇస్లాం ఉద్దేశము కానేకాదు. నేను ముందే తెల్పినట్లు నైపుణ్యత పేరుతో ధార్మిక లక్ష్యయాలు కాకుండ ప్రాపంచిక లక్ష్యయాలను దృష్ఠి యందుంచుకొని నేటి

కాలంలో యుద్ధాలు చేయుచున్నారు. అందుకే వ్యతిరేకులకు సమాధానం ఇచ్చుటకు బదులు వారితో వాదోపవాదాలు చేయుట ఎంతటి దుర్భాగం అవును. నేడు కాలంతో పాటు యుద్ధ విధానం కూడ మారిపోయినది. (గతంలో ఉన్న యుద్ధ విధానం మారిపోయినది) అందుకే మొట్టమొదట తమ మనస్సు, మేదస్సులతో పని తీసుకోవలసిన అవసరమున్నది. తమ మనసులను పరిశుద్ధపరచుకొని, నిష్ఠతో, భక్తితో దేవుని సహాయము, విజయమును ఆశించుము. ఇది దేవుని నిర్దిష్టమైన చట్టము, గట్టి సూత్రము. ముస్లిములు కేవలము నోటి మాటలతో పోటీలో సఫలము, విజయము పొందదలచినచో. ఇది సాధ్యము కాదు. కేవలం నోటి మాటలను, పదాలను అల్లాహ్ ఇష్టపడడు. నిజమైన భక్తిని అతడు కోరుకొనును, స్వచ్ఛమైన పవిత్రతను ఇష్టపడును. అందుకే ఇట్లనెను (అన్నహ్ల్:129) إِنَّ اللّٰهَ مَعَ الَّذِيْنَ اتَّقَوْا وَّالَّذِيْنَ هُمْ مُّحْسِنُوْنَ."

( మల్ఫూజాత్, సంపుటి1, పుట 60,61, ఎడిషన్ 1985,లండన్)

ఇది నిష్టాపరత. దీనిని మనలో కల్పించుకొని ఇస్లాం అందమైన బోధనలను ప్రపంచంలో వ్యాపింపజేయవలెను. ఇస్లాం వ్యాపించుటకు నిష్టాపరత అనివార్యమని ముస్లిములకు కూడ చెప్పవలెను. కనుక క్రూరము, హింసలో వృద్ధి చెందుటకు బదులు భక్తిలో వృద్ధి చెందుము, భక్తిలో ముందడుగు వేయుము. ఇస్లాం నామమున చేయుచున్న ఈ దాడులు ఇస్లాంనకు సహకరించకపోవడమే గాకుండ అపనిందకు కారణమగును. అమాయకుల హత్య అల్లాహ్ అసంతృప్తికి కారణమగుచున్నది.

కొద్ది రోజుల క్రితం బెల్జియంలో అమాయకులు హతమార్చబడిరి. ఈ ఉగ్రవాదము వలన డజనుల కొద్ది అమాయకులు హతమైరి. వందలాది మంది క్షతగాత్రులైరి. ఈ చర్యకు పాల్పడిన వారెన్నడు దేవుని ప్రీతిని పొందలేరు. ఈ కాలములో యుద్ధము నిషేధమని హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) స్పష్టముగా తెలిపిరి. ఈ చర్యలు దేవుని అసంతృప్తికి కారణమగుచున్నవి. ఈ సందేశము అందలేదని నేడు ఎవ్వరు అనలేరు. ధర్మము కొరకు ఈ యుద్ధములు నిషేధమని తెలిపిన హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) సందేశము ప్రతి ఒక్కరికి తెలుసు. ధర్మము పేరున హింసకు పాల్పడేవారు లేదా ముస్లిములై క్రూరమునకు పాల్పడుచున్న వారికి అల్లాహ్ వివేకము ప్రసాదించుగాక! అవి ప్రభుత్వములైనను, వర్గములైనను ఈ కాలపు ఇమామ్ పిలుపును వినవలెను. హింసలను వీడవలెను. మరియు హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) ఈ కాలమునకు అందించిన నిజమైన ఆయుధమును ఉపయోగించవలెను.

వారొక చోట ఇట్లనిరి.

ఇప్పుడు అవసరమున్నది ఖడ్గము కాదు, కలమని నిశ్చయముగా భావించుము. మన వ్యతిరేకులు ఇస్లాంపై సందేహములు సందించి, వివిధ విజ్ఞాన శాస్త్ర, పరిశోధనల రూపంలో అల్లాహ్ నిజమైన ధర్మముపై దాడి చేయదలచిరి. నేను కలముతో కూడిన ఆయుధమును ధరించి విజ్ఞాన శాస్త్ర, విద్యా ప్రగతి రంగములో దిగి ఇస్లాం ఆధ్యాత్మిక ధైర్యము, అంతర్గత శక్తి, మహిమను కూడ చూపవలెనని అల్లాహ్ నన్ను సూచించెను. నేను ఎప్పుడు ఈ రణరంగానికి అర్హుడనగుదును, ఇది కేవలం దేవుని అనుగ్రహం మాత్రమే, అంతేగాకా నాలాంటి అశక్తుడైన మానవుని ద్వారా తన ధర్మపు గౌరవము బహిర్గతము కావలెనని అతడు కోరుకోవడం కూడ అతని అమితమైన అనుగ్రహమే, నేనొక సారి ఇస్లాంపై మన వ్యతిరేకులు చేసిన విమర్శలు, దాడులను గణించగా వాటి సంఖ్య నా దృష్టిలో, అంచనాలో మూడు వేలకు చేరెను. మరల వారు (అ) లా తెల్పిరి, నేడు ఇంకా అధికమై ఉండవచ్చును కూడ. అంతేగాకుండ ఇస్లాం మూలం కేవలం ఇలాంటి బలహీన ఆంశాలపై ఉన్నదని ఏవరైన భావించవచ్చును, కాని ఇది నిజం కాదు. ఈ విమర్శలు అవివేకుల, బుద్ధిహీనుల దృష్టిలో విమర్శలు. కాని నేను మీకు నిజమును తెలుపుచున్నాను ఎక్కడెక్కడ ఆ విమర్శలు చేయబడినవో అక్కడక్కడ నేను క్షుణ్ణంగా పరిశీలించగా, అవి చాలా అరుదైన నిదర్శనములనియు, కాని ధార్మిక తెజస్సు లేనందున విమర్శకులకు కనిపించడం లేదని అర్ధమైనది. మరియు ఎక్కడైతే అవివేక విమర్శకులు విమర్శలు చేసిరో వాస్తవానికి వాటిలోనే విజ్ఞానములు, రహస్యములతో కూడిన గుప్త నిధులను దాచడం ఇది కేవలం దేవుని ఆంతర్యం మాత్రమే.

(మల్ఫూజాత్, సంపుటి1, పుట 59,60, ఎడిషన్ 1985, లండన్)

మరల వారు ఇస్లాం కాంతిని ప్రదర్శించుటకు వారు పంపబడెనని, క్రైస్తవుల విశ్వాసమెలా యున్నదనగా అది వారికే అర్థము కావడం లేదని తెలుపుచు వారిట్లనిరి. మెడకు చుట్టుకున్న డప్పును వారు మ్రోగించుచున్నారు. వీరి విశ్వాసములను ఎలా ప్రస్తావించను. ఇస్లాం పరిచయం చేసినదే వాస్తవము. ఇస్లాంలో లభించిన ఈ కాంతిని చూపుటకు దేవుడు నన్ను పంపెను. దేవుడు ఉన్నాడనే విషయము సత్యము. అతడు ఒక్కడే, ఒకవేళ ఇంజీల్, పవిత్ర ఖుర్ఆన్, ఇతర ప్రవక్తల దైవ ప్రతులు అవతరించుకున్నను దేవుని ఏకత్వం నిరూపించబడును అనునదే నా అభిమతం. ఎందుకనగా మానవ స్వభావంలో అతని ఆనవాళ్ళు గలవు. దేవునికి కుమారుడిని అంటగట్టడం అనగా దేవునికి మరణం ఉన్నదని విశ్వసించడమే, ఎందుకనగా కుమారుడు వారసత్వం కోసమే ఉంటాడు. ఒకవేళ మసీహ్ దేవుని కుమారుడైనచో దేవుడు చనిపోవుననే కదా దాని అర్థం. సారంశము ఏమనగా క్రైస్తవులు ఏర్పర్చుకున్న సిద్ధాంతాలలో దేవుని గౌరవంను ఆలోచించలేదు, మానవుని శక్తి సామర్థ్యములను అధ్యాయనం చేయలేదు. ఆకాశ వెలుగుల సహకారం లేని విషయాలపై విశ్వాసాన్ని పెంచుకొని కూర్చున్నారు. ఏ ఒక్క క్రైస్తవుడు కూడ అద్భుతాన్ని చూపడానికి ముందుకు రావడం లేదు. మరియు తమ విశ్వాస నిరూపణ కొరకు విశ్వాసులు ఆధారాలను చూపినట్లు వారు చూపడం లేదు. అన్ని కాలములో బలపరచు సంకేతములు పొందుచున్న గర్వము కేవలం ఇస్లాంకే సొంతం. ఈ కాలమును కూడ దేవుడు వదిలిపెట్టలేదు. ఇస్లాం విశిష్టత అయిన ఈ బలపరచు సంకేతములతో ఇస్లాం సత్యమును ప్రపంచముపై ప్రదర్శించు ఉద్దేశముతోనే అల్లాహ్ నన్ను పంపెను. పవిత్ర హృదయముతో నా వద్ద యున్న సత్యమును పొందుటకు వచ్చిన వ్యక్తికి శుభాకాంక్షలు. అనంతరం సత్యమును చూచి స్వీకరించు వ్యక్తికి కూడ శుభాకాంక్షలు.

( మల్ఫూజాత్, సంపుటి1, పుట 330-331, ఎడిషన్ 1985, లండన్)

హ్రజత్ ఈసా అలైహిస్సలాం ఆకాశముపై సజీవముగా యున్నారను తప్పుడు విశ్వాసమును రద్దు చేయుచు, ముస్లిములలో క్రైస్తవులు కలిగించిన ఈ తప్పుడు విశ్వాసమును పునాదులతో సహా పెకిలించి వేయుటకు దేవుడు నన్ను పంపినాడని తెలుపుచు ఈ వాస్తవమును విస్పష్టముగా ముస్లిములకు తెలిపిరి. మరొక సందర్భమున ఇట్లనిరి,

హ్రజత్ మసీహ్ అలైహిస్సలాం శిలువ నుండి సజీవంగా దించబడినట్లు మరియు ఆ ఘటణ నుండి రక్షించబడినట్లు పవిత్ర ఖుర్ఆన్ విశ్వసనీయమైన, నమ్మకమైన ఆధారాలను ప్రవేశపెట్టినను దురదుష్టకరము ఏమిటనగా గత వెయి సంవత్సరముల నుండి ఎక్కడైతే ఇస్లాంపై చాలా ఆపదలు వచ్చిపడ్డాయో, అచటనే ఈ సమస్య కూడ అంధాకారానికి గురి అయ్యి, దురదృష్టం కొద్ది హ్రజత్ మసీహ్ సజీవంగా ఆకాశంపైకి వెళ్ళినట్లు, మరల ప్రళయ కాలంనకు ముందు ఆకాశం నుండి దిగును అనే విశ్వాసం వారిలో నాటుక పోయినది. అందుకే ముసల్మానులలో నాటుకపోయిన ఇలాంటి అంతర్గత తప్పుడు విశ్వాసాలను దూరం చేయుటకు, మరియు ఇస్లాం వాస్తవాన్ని ప్రపంచము ముందు బహిర్గత పర్చుటకు, బహిరంగముగా ఇస్లాంపై చేయుచున్న విమర్శలకు సమాధానం ఇచ్చుటకు, ఇతర అసత్య ధర్మాల వాస్తవాలను ప్రత్యేకించి శిలువ ధర్మమును, అనగా క్రైస్తవ ధర్మము మానవుల కొరకు విషవలయంగా మారిన, మానవుని ఆధ్యాత్మిక శక్తి సామర్థ్యాల ప్రగతికి ఆటంకముగా నిలిచిన దీని తప్పుడు విశ్వాసాలను ఎండగట్టి వాటిని వివరముగా చూపించుటకు ఈ పద్నాల్గవ శతబ్దాములో అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేసినాడు,

(మల్ఫూజాత్, సంపుటి1, పుట 331-332, ఎడిషన్ 1985, లండన్)

మరల మసీహ్ అవసరము గురించి ప్రస్తావించుచు వారిట్లనిరి. ఇప్పుడు మసీహ్ అవతరించవలసిన అవసరం ఏమిటనే ప్రశ్న తల్తెను. ఇతర కారణములు, అవసరములను వీడినను మూసా పరంపర విధముగా చాలా అవసరముండెను. ఇతర కారణాలు వీడుము, హ్రజత్ మూసా సమాజంతో హ్రజత్ ముహమ్మద్ (స.అ.స) సమాజంనకు గల పరంపరల పోలికల వలన వీరి అవసరం చాలా గలదు. అందుకే హ్రజత్ మూసా అలైహిస్సలాం తరువాత 14వ శతాబ్దములో హ్రజత్ మసీహ్ అలైహిస్సలాం అవతరించిరి. అందుకు నేను ప్రతి రూపమైన ఒక ఉదాహరణను తెలిపెదను. కాని హ్రజత్ మసీహ్ స్వయముగా మరల వత్తురని నమ్మే వ్యక్తులు ఒక ఉదాహరణ చూపవలెను. వారు చూపలేనిచో, నిశ్చయముగా వారు చూపలేరు. అలాంటప్పుడు క్రొత్తగా పుట్టించబడిన విషయాలను దురాచారములలో గల విషయాలనెందుకు మాట్లాడుచున్నారు. దురాచారముల దరి చేరకుము. అది వినాశనపు దారి. అల్లాహ్ తాలా అవతరింప జేసిన ఒక అవతారుడిని తిరస్కరించినందుకే యూదులపై అల్లాహ్ ప్రకోపంను కురిపించెను, వారు తిరస్కరించుటకు గల కారణం కూడ కేవలం ఒక ఉదాహరణగా పేర్కొనిన ఆంశమును వాస్తవము అని భావించిరి. అనగా సూచన ప్రాయమైన, ఉదాహరణగా పేర్కొనిన విషయంను వాస్తవముగా కూడ అలానే జరుగుతుందని భావించుకొనిరి. ఫలితంగా వారు దైవ నిరాకరణనకు గురి అయిన సమాజంగా ఉండిపోయిరి. అందుకు సమపోలికలు గల వ్యాజ్యము నేడు కూడ గలదు. అనగా ఏ పరిస్థితులైతే యూదులలో నెలకొన్నవో ఆ పరిస్థితులే నేడు గలవు, "ముస్లిముల స్థితిపై విచారము! యూదుల ఉదాహరణ ఇప్పటికే వారి ముందున్నది, తమ ఐదు పూటల నమాజులలో *ఘైరిల్ మఘ్జూబి అలైహిమ్*చదువుతారు. ఇందులో యూదులను ప్రస్తావించబడెనని ఏకగ్రీవముగా నమ్ముతారు. అయినను ఎందుకు ఈ మార్గమును అనుసరించుచున్నారో నాకు అంతు పట్టడం లేదు.

ఒకే రకమైన వ్యాజ్యము, వాస్తవానికి ఒక ప్రవక్త దానిని పరిష్కరించాడు కూడ, నేడు ఆ తిర్మానంనకు వ్యతిరేకంగా మసీహ్‌ని ఆకాశం నుండి దించుటకు ఎందుకు ప్రయత్నం చేయుచున్నారు?. మసీహ్ స్వయంగా ఏలియా యొక్క వ్యాజ్యమును పరిష్కరించి, పునరావతరణ అనగా కేవలం వారి స్వభావంతో అవతరించుటయేనని నిరూపించడం జరిగినది. అందుకే ఏలియాకు బదులు యాహియ వచ్చెను, అయినను నేడు ముసల్మానులు ఇంతటి ప్రత్యక్ష సాక్షమును చూచుతు కూడ స్వయంగా మసీహ్‌ని ఆకాశం నుండి క్రిందికి దించువరకు వీరు తృప్తిగా ఉండలేకుండిరి. కాని నేను తెల్పునది ఏమనగా మీరు, మీ సహాయకులు అందరు ఏకమై మసీహ్ ఆకాశం నుండి క్రిందికి దిగి వచ్చుటకై దు:ఆ చేయగలరు, ఆ తరువాత అతను దిగునా? లేదా? చూడుము. నేను పూర్తి విశ్వాసంతో తెలుపుచున్నాను, మీరు మీ జీవితమంతయు నమాజ్‌లు సల్పిన, దు:ఆలు చేస్తూ చేస్తూ మీ ముక్కులు అరిగిన కూడ అతడు ఆకాశం నుండి దిగి రాలేడు, ఎందుకనగా ఎవరైతే రావలసి యుండెనో అతడు ఏనాడో వచ్చి యున్నాడు.

(మల్ఫూజాత్ సంపుటి8, పుట 3-4, ఎడిషన్ 1985, లండన్)

ఈ సత్యాన్ని అర్థం చేసుకుంటే ఎంత బాగుండును. అంతేగాకా అల్లాహ్ తాలా నుండి పంపబడిన వారిని తిరస్కరించుటకు బదులు అతనితో కలసి ఇస్లాం యొక్క స్వచ్ఛమైన విధ్యను ప్రపంచములో ఆచరింప జేయువారిగా ఉండినచో ఎంతో బాగుండును. అన్ని దశలలో శాంతి, సమానత్వంను స్థిర పర్చినచో ఎంతో బాగుండును. ముసల్మానులకు వ్యతిరేకంగా నిలుచుచున్న ముస్లిమేతరులకు, అధర్మికులకు ఇస్లాం యొక్క వాస్తవమైన రూపంను ప్రదర్శింపజేసి ఇస్లాంకు సేవలు చేయువారిగా ముసల్మానులు మార్పు చెందినచో ఎంత బాగుండును.

తన సత్యము గురించి నాలుగు రకాల సంకేతములను ప్రస్తావించుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

**మొదటిది** అరబ్బి సాహిత్య సంకేతము. ఈ వ్యక్తికి అరబ్బి భాషలో ఒక్క వ్యాకరణము కూడ రాదని ముహమ్మద్ హుసేన్ బటాల్వీ విమర్శించి నప్పుడు అది నాకు ప్రసాదించబడెను. అంతకు ముందు అరబ్బి వ్యాకరణ వచ్చునని నేనెన్నడు ప్రకటించుకోలేదు. ఏవరైతే అరబ్బిని మరియు వ్యాకరణంను చదువుకొనిరో దాని కష్టాలు వారకే తెలుయును.మరియు దాని ప్రత్యేకతలు కూడ వారే అర్థం చేసుకోగలరు. మరల వారు (అ) ఇలా తెల్పిరి, అల్లాహ్ తాలా ఆరంభము నుండి గౌరవం కొరకు ఏవిధముగా సహాయం చేయుచున్నాడో మౌల్వి అబ్దుల్ కరీం గారికి తెలియును. ఇది చాలా కష్టాన్ని తీసుక వచ్చెను, ఏప్పుడైతే సరియైన అర్థపు పధాలు లభించవో అప్పుడు అల్లాహ్ తాలాయే ఆ పదాలను నేర్పుతూంటాడు. నూతనమైన, సాధరణమైన భాషలు చాలా సులువుగా ఉండును. కాని గ్రాంధికమైన భాష చాలా కష్టముగా యుండును. ఇంకా నేనీ రచనములను విలువైన బహుమానములతో ప్రచురించినాను. మీరు ఎవరితోనైనా సహాయము తీసుకోవచ్చును, భాషా పండితులను తమతో కలుపుకోవచ్చునని నేను చెప్పినాను. వారెన్నడు అర్హత పొందలేరని అల్లాహ్ నాకు తెలిపెను. ఎందుకనగా పవిత్ర ఖర్ఆన్ మహిమల నుండి ఛాయరూపంగా నాకిది ప్రసాదించబడెను.

**రెండవది** దుఆల ఆమోదము. అరబ్బి రచనల సమయంలో ఎంత అధికముగా నా దుఆలు ఆమోదించబడుచున్నవో నాకు అనుభవం గలదు. ప్రతి పదానికి దు:ఆ చేసితిని, **కావున నేను హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త (న.అ.న) ను** మినహాయించి (ఎందుకనగా వారి స్థాయి చాలా అత్యున్నతమైన స్థాయి, వారి అనుగ్రహం వలనే, వారి సామర్థ్యము వలనే నాకు ఇవన్నియు లభించినవి) తెలుపునది ఏమనగా నా దు:ఆలను స్వీకరించినట్లు మరెవరి దు:ఆలు స్వీకరించబడలేదని నేను సగర్వంగా చెబుతున్నాను, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత నా దు:ఆలు తప్ప మరేవరి దు:ఆలు ఇంతగా స్వీకరించబడలేదు. పది వేలు స్వీకరించబడినవా? లేదా రెండు లక్షలు స్వీకరించబడినవా?, చాలా వరకు స్వీకరించబడినాయి, అంతేగాకా స్వీకరించబడిన ఆ దు:ఆలలో చాలా భాగం ప్రపంచములో ఒక మొత్తమునకు తెలుసును.

మూడవది. భవిష్యవాణీలు. అనగా సృష్టి రహస్యముల విషయములను తెలుపుట. కొన్ని సందర్భాలలో జాతకులు, జోతిష్యులు కూడ ఒక అంచనతో తెలిపిన విషయాలు కూడ వాస్తవాలు అవుతుంటాయి. చరిత్రలో చూసినచో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో కూడ జోతిష్యులు ఉండేవారు. వారు కూడ జరుగబోవు విషయాలను గూర్చి చెప్పేవారు. కాని జోతిష్యుల జోతిష్యంలో మరియు ఇతరులు చెప్పే విషయాలలో అల్లాహ్ తాలా అవతరింపజేసిన, మరియు దైవ వాణిని పొందువారు తెలుపు రహస్యాలలో చాలా వ్యత్యాసం ఉండును. దైవవాణి పొందు వ్యక్తిలో దైవ శక్తి, దైవ వైభవముండును. పవిత్ర ఖుర్ఆన్ స్పష్టముగా ఇట్లు తెలిపెను.

لا یظہر علی غیبہ احدا الا من ارتضی من رسول ( అల్ జిన్:28) ఇచట బహిర్గత అను పదమే అతనిలో ఒక వైభవము, శక్తి యుండునని సూచించుచున్నది.

**నాలుగవ సంకేతము**. పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానములు, రహస్యములు. పవిత్రము చేయబడిన వ్యక్తి తప్ప మరెవరికి పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానములు, రహస్యములు తెలుపబడవు. لا یمسہ الا المطہر ون (అల్ వాకిఆ: 80) నేను అనేకసార్లు చెప్పినాను. నా వ్యతిరేకులు కూడ ఒక అధ్యాయ విశ్లేషణ వ్రాయగలరు, నేను విశ్లేషణ వ్రాయుదును. అనంతరం పోల్చి చూడబడును. కాని ఎవరు సాహసించలేదు. ముహమ్మద్ హుస్సేన్ వంటి వారు నాకు అరబ్బి వ్యాకరణం తెలియదని అనేవారు, కాని అరబ్బి రచనలను వారి ముందు ప్రవేశపెట్టినప్పుడు ఈ అరబ్బి అపరిపక్వ దశలో గలదనే చిన్న చిన్న పనికి మాలిన సాకులతో వారు తప్పించుకొనుటకు ప్రయత్నించారు కాని అరబ్బి ఇలా ఉండునని ఒక పుట కూడ అందుకు పోటిగా వ్రాసి చూపలేకపోయిరి.

ఈ నాలుగు సంకేతములు నా సత్యమునకు నాకు లభించినవి.

( మల్ఫూజాత్, సంపుటి1, పుట 277-228)

హజ్రత్ మౌల్వి అబ్దుల్ కరీం గారు ఇలా వ్రాసిరి, 1899వ సంవత్సరము, ఆగష్టు 17న వారు ఇలా వ్రాసిరి. బరేలి నుండి ఒక వ్యక్తి కొన్ని రోజుల క్రితం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సన్నిదిలో హజ్రత్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హదీసులలో తెల్పబడినటువంటి మసీహ్ మౌవూద్ మీరేనా? దేవుని ప్రమాణపూర్తిగా సమాధానం ఇవ్వగలరని ఒక లేఖ వ్రాసెను. మౌల్వి అబ్దుల్ కరీం గారు మరల ఈ విధముగా తెల్పిరి. సాధారణంగా లేఖలకు నేనే సమాధానం ఇచ్చెవాడిని, అందువలన ఆ లేఖకు సమాధానంగా భావించిన “తర్‌యాకుల్ కులూబ్” గ్రంధము నుండి రెండు మూడు పంక్తులను వ్రాసి పంపితిని. ఆ వ్యక్తి అంతటితో సంతృప్తి చెందకపోవడం వలన మరల నన్ను ఉద్దేశించుతు హదీస్‌లలో, ఖుర్ఆన్‌లలో పేర్కొనబడిన మసీహ్ మౌవూద్‌ను నేనేఅని స్వయంగా హజ్రత్ గారే వ్రాయవలెనని నేను కోరుకుంటున్నాను అని వ్రాసిరి. అందుకు నేను ఒక సిరా బుడ్డి, పెన్ను, కాగితంను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి ఇషా నమాజ్ తదుపరి ఇస్తు జరిగిన విషయంను తెల్పితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు వెంటనే వాటిని తీసుకొని కొన్ని పంక్తులను సమాధానంగా వ్రాసిరి. ఆ పంక్తులు ఏమనగా,

“ ఈ విషయంను అంగీకరిస్తు నేను గతంలో కూడ దేవుని సాక్షిగా నా రచనలలో వివరముగా వ్రాసి ప్రజలపై బహిర్గతము చేసినాను, ఇప్పుడు కూడ నేను ఏవరి చేతిలో నా ప్రాణం ఉన్నదో ఆ దేవుని సాక్షిగా ఈ లేఖ ద్వారా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అహాదీసులలో భవిష్యవాణి చేసిన మసీహ్ మౌవూద్‌ను నేనే అని అంగీకరించుచున్నాను. సహీ బుఖారి, సహి ముస్లిం, మరియు ఇతర అహదీసులలో కూడ ఈ భవిష్యవాణులు గలవు. వ కఫా బిల్లాహి షహీదా రచన, మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని, అల్లాహ్ తాలాయే అతనికి చాలును, అతడే సహాయంను చేకూర్చును. 17 ఆగష్ట్ 1899.”

మౌల్వి గారు మరల ఇలా వ్రాసిరి, ఈ ప్రస్తావన వెనుక రెండు ఉద్దేశములు గలవు. ఒకటి మన జమాఅత్ సభ్యుల విశ్వాసం పటిష్టం కావాలి, మరియు ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ ఎదట కూర్చోని ఉత్సాహం, ఉల్లాసమును ఆస్వాదించిన అదృష్టవంతుల వలే ఇతర సభ్యులందరు కూడ ఆస్వాదించు అదృష్టవంతులు కావలెను, అంతేగాకా అచట కూర్చున్న ప్రతి ఒక్కరు కూడ వారికి నూతన విశ్వాసం లభించినదని అంగీకరించడం జరిగినది. రెండవది. వ్యతిరేకుల, ఈర్ష్య స్వభావం గల వారి హృదయాలు ఈ తేజోవంతమైన ప్రమాణం వలన చల్లబడి ఒక మోసగాడికి సర్వశక్తిమంతుడైన దేవునిపై ఈ విధముగా ఇందరి సమక్షంలో ప్రమాణం చేయుటకు ఇంత ధైర్యం, ఇంత గౌరవం ఎలా వచ్చునని ఆలోచించగలరు, అర్థం చేసుకోగలరు. అల్లాహ్ అక్బర్, అల్లాహ్ అక్బర్.

( మల్ఫూజాత్, సంపుటి1, పుట 326-327)

జమాఅత్ సభ్యులను ఉద్దేశించుతు మరో సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి.

రామ చిలుక వలే కొన్ని పదాలను గుర్తు చేసి బైఅత్ సమయంలో వాటిని వల్లెవేయడంను నేను ఆశించడంలేదు. వాటి వలన ఏ ప్రయోజనం చేకూరదు. మనస్సును పరిశుభ్రపరిచే విజ్ఞానంను పొందుము. మనస్సును పరిశుభ్రపరిచే విజ్ఞానం పొందుము. దాని అవసరమే చాలా గలదు. అనగా మనస్సును పరిశుభ్రపర్చుకోవడం అంటే ఏమిటో తెలుసుకొనుము. ఆ పై దానిని ఆచరించుము. మసీహ్ మరణం, జీవనంపై వాదోపవాదాలు, చర్చలు జరుపుకోవడం మన లక్ష్యం కాదు. ఇది కేవలం ఒక చిన్న సమస్య, ఇదియే మన చివరి లక్ష్యము కాకుడదు. ఇది కేవలం ఒక పొరపాటు, దీనిని నేను చక్కదిద్దాను. కాని మన కార్యం, మన లక్ష్యం దీని నుండి చాలా దూరంలో

గలదు. అది ఏమనగా మీలో మీరు ఒక పవిత్రమైన మార్పును ఏర్పర్చుకొని ఒక నూతన మానవుని వలే మారుము. అందువలనే మీలో ప్రతి ఒక్కరు ఈ విషయంను అర్థం చేసుకొని తమలో మార్పును తెచ్చుకోవలెయును. నేను నేను కాదు, నూతన వ్యక్తినని అతడు భావించవలెను.నేను మరల తెల్పునది ఏమనగా, నిశ్చయంగా, ఖచ్చితంగా ఒక కాల సమయం వరకు మీరు నా సన్నిదిలో లేకున్నను మీలో నూతన వ్యక్తిత్వం జన్మించినదని మీలో ఏ ఒక్కరు కూడ ఆలోచించకుము. అట్టి ఆలోచనలు ఏ ప్రయోజనంను చేకూర్చలేవు. మరల ఇలా తెల్పిరి, స్వభావంలో, వివేకంలో, అనుభూతులలో ఉన్నతమైన స్వచ్ఛత సాధించినచో లాభము చేకూరును, లేనిచో నిష్ప్రయోజనమే.

( మల్ఫూజాత్ సంపుటి2, పుట 72-73)

మరల వారు ఇలా తెల్పిరి, ఒకవేళ మీరు ధర్మాత్ములైనచో, కృతజ్ఞులు కమ్ము, మరియు కృతజ్ఞతతో కూడన సాష్టాంగములు చేయుము. ఎందుకనగా ఈ కాలం కొరకు మీ పూర్వీకులు ఎదురుచూస్తు, ఎదురుచూస్తు కాలం చెల్లించిరి, మరియు అనేక ఆత్మలు ఈ కోరికతోనే పరలోక ప్రయాణం చేసినవి. మరల ముసల్మానులను ఉద్దేశించి ఇలా తెల్పిరి; ఆ సమయాన్ని మీరు పొందితిరి, కావున మీరు దానిని గౌరవించడం, గౌరవించకపోవడం, లేదా ఆ సమయం నుండి లాభము పొందడం, పొందక పోవడం మీ చేతిలోనే ఉన్నది. సమయానుకూలంగా మానవజాతి సంస్కరణ కొరకు పంపబడినవాడను నేనే అని, తద్వార ధర్మమును నూతనంగా హృదయాలలో స్థాపించెదనని పదే పదే మీకు తెల్పుచున్నాను. దీనిని ప్రకటించుటలో నేను వెనుకడుగు వేయను. అల్లాహ్ నిదర్శనమైన దైవజనుడి ఆత్మ పంపబడినట్లు నేను కూడ పంపబడినాను, అతడి ఆత్మ హిరదోస్ యొక్క ఆస్థానంలో చాలా కష్టాలను అనుభవించిన తరువాత ఆకాశం వైపు తీసుకోబడినది. రెండవ దైవ నిదర్శనం (వాస్తవానికి అందరికన్న ప్రథముడు మరియు ప్రవక్తల నాయకుడు) రెండవ ఫిర్అవ్‌ను అంతమోందించుటకు రావడం జరిగినది. వారి హక్కుకై "ఇన్నా అర్‌సల్‌నా ఇలైకుం రసూలన్ షాహిదన్ అలైకుం కమా అర్‌సల్‌నా ఇలా ఫిర్ అవ్‌నా రసూలా" ( అల్ ముజ్జమ్మిల్:16) లో తెల్పినట్లు అతని కార్యదీక్షలో దైవనిదర్శనానికి ఉదాహరణగా, అధికారములో అతనికన్న ఘనతగా గలవాడిని, మసీహ్‌కు సమ పోలికలు గల ఒక వ్యక్తిని గూర్చి ఇందులో వాగ్దానం చేయడమైనది. ఆ మసీహ్ ప్రతిరూపం మరియమ్మ కుమారుడైన ఏసు సామర్థ్యం, స్వభావం, ప్రత్యేకతను పొంది ఆ కాలంనకు అనుగుణంగానే మరియు ఆ సమయానికి సమీపంలో ప్రథమ దైవ నిదర్శనుడి కాలం నుండి మరియమ్మ కుమారుడైన ఏసు కాలం వరకు అనగా 14వ శతాబ్దంలో ఆకాశం నుండి వచ్చినట్లు, (ఆ ఆకాశ ఆగమనం ఆధ్యాత్మికమైనది.) ఏ విధముగానైతే ప్రజలందరి ప్రయత్నముల తదుపరి మానవజాతి సంస్కరణ కొరకు అవతరించినట్లు, మరియు అన్ని విషయాలలో ఆ కాలంను పోలిన పోలికలు గల కాలంలో మరియమ్మ కుమారుడైన ఏసు అవతరించినట్లు అవతరించెను. తద్వార గ్రహించేవారికి ఇది ఒక నిదర్శనం అవును. కావున అతనిని తిరస్కరించుటలో తొందర పడకుము, అలా అయినచో దేవునితో యుద్ధం చేయువారగుదురు. ప్రపంచీకులు వారి పూర్వపు ఆలోచనలలో, గత స్మృతులలో ఉన్నందున వారు అతనిని స్వీకరించలేరు. కాని అతి తొందరలో వారి తప్పిదము వారిపై బహిర్గతమవు ఒక సమయం తప్పక వచ్చును. ప్రపంచములో ఒక భయపెట్టువాడు వచ్చెను, కాని అతనిని ప్రపంచీకులు స్వీకరించలేదు, కాని అల్లాహ్ అతనిని స్వీకరించును మరియు పెద్ద పెద్ద నిదర్శనాలతో అతని సత్యాన్ని నిరూపించును.

(ఫతా ఇస్లాం, రుహాని ఖజాయిన్, సంపుటి 3,పుట 7-9)

అవతరించిన మసీహ్ మౌవూద్ (అ) ను నమ్మినందుకు మనము అదృష్టవంతులము. తమలో పవిత్ర మార్పులు పుట్టించుకొనుటకు, పవిత్ర ఖుర్‌ఆన్ బోధనను అవలంభించుకొనుటకు బైఅత్ ప్రతిజ్ఞ మనము చేసినాము. తల క్రిందికి వేసి దాటిపోయే వారిలా కాకుండా కృతజ్ఞత సాష్టాంగములు చేసేవారిలో మనము ప్రవేశించినాము. మసీహ్ మౌవూద్ (అ) ప్రత్యక్షమైన, ఇస్లాం ద్వితీయ ప్రచారము మొదలైన కాలములో మనలను అల్లాహ్ పుట్టించినందున మనపై ఇది అల్లాహ్ శుభము, ఉపకారమే. మరియు పూర్వీకులు గడిపిన ఆ అంధకార కాలం గడిచిపోయినది, మనము జన్మించిన ఈ కాలము ఇస్లాం ద్వితీయ ప్రచార కాలము. ఈ ఇస్లాం ద్వితీయ ప్రచార కాలం కొరకు వేచిచూస్తు వేలకొలది సత్యఆత్మలు ఈ ప్రపంచమును వీడిపోయినవి, గతములో విని, మాట్లాడినట్లే నేడు కూడ విని మాట్లాడుచున్న సజీవ దైవముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను కలిపించిరి. కనుక మనము కృతజ్ఞతలు తెలుపవలెను.

ఈ కోణములో నేను మరో విషయము తెలుపదలచితిని. కొద్ది రోజుల క్రితం 23 మార్చిన ప్రజలు పరస్పరం masseges ద్వారా ఫోన్, వాట్సప్ మొదలగు ఉపకరణాలతో శుభాకాంక్షలు తెలుపుకొనుచుంటిరి. ఈ శుభాకాంక్షలు మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినామని, వారిని నమ్మి వారిధర్మ సహాయకులై, ఆయా విశిష్టతలను ప్రపంచములో వ్యాపింపజేయు, మార్గదర్శనము పొందిన ముస్లిములలో మనము చేరినామను ఉద్దేశముతో తెలుపుకొన్నచో నిశ్చయముగా ఈ శుభాకాంక్షలు తెలుపుటకు, ఈ శుభాకాంక్షలు తెలుపువారికి హక్కు గలదు, ఇందులో ఎలాంటి అభ్యంతరము లేదు. ఇందులో ఎలాంటి దురాచారము లేదు.

కాని నన్ను ఆశ్చర్యమునకు గురిచేసిన అంశం ఏమనగా, ఒక వ్యక్తి ఆయా సందేశముల ద్వారా శుభాకాంక్షాలు తెలుపుకొను వారి సందేశములలో ఒక ఉత్తరము వ్రాసి వారిని గట్టిగా నివారించెను. ఇతర ముస్లిములు దురాచారములలో పడినట్లే మీరు కూడ దురాచారములలో పడుదురని ఆక్రోషించెను. నా దృష్టిలో ధార్మిక విద్య కలిగి, జమాఅత్ వ్యవస్థ కూడ తెలిసిన ఈ వ్యక్తిపై నాకు ఆశ్చర్యము కలిగినది. వారు దురాచారములలో పడుదురని వీరెలా అనగలరు. ఇతర ముసల్మానుల వద్ద ఖిలాఫత్ బహుమానం లేదు, కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినందున అహ్మదీయుల వద్ద ఈ బహుమానం గలదు. ఒకవేళ వీటి ద్వారా ఏదైన తప్పుడు సంకేతములు, లేదా దురాచారములు ఉద్భవించుచున్నట్లు కనిపించినచో ఒకవేళ ఖిలాఫత్ స్వచ్ఛమైనదే, న్యాయబద్ధమే అయినచో వారిని ఖిలాఫత్‌యే అరికడుతుంది. ఇన్షాఅల్లాహ్. అంతేగాకుండ ప్రజల మనోభావాలపై అనుమానంను వ్యక్త పర్చకూడదు. "ఇన్నమల్ ఆ మాలు బిన్నియాత్" కూడ కలదు. ఏవరైన సదుద్దేశంతో పంపవచ్చును. ఈ వ్యక్తి కూడ ఖిలాఫత్ ఢాలు వెనుక యుండి మాట్లాడవలసినది. ఖిలాఫత్ అడుగులను దాటుటకు ప్రయత్నించకూడదు. గుర్తుంచుకొనుము. ఎవరైనా అలా చేసినచో జారిపడి పోవుదురని గుర్తుంచుకోగలరు. ఐక్యతను కాపాడుకొనుము, తమ స్వఅభిప్రాయలను ఇతరులకు అంటగట్టుటకు ప్రయత్నంచకుడు, ఇది తప్పుడు పని కాకున్నను ముసల్మానులలో గల కొన్ని దురాచారాలు గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అభిప్రాయం ఎలా ఉండెనో మీకు ఒక ఉదాహరణ ద్వారా తెలియ జేయుదును. గతంలో వీడిన నమాజ్‌లను ప్రజలు జుమతుల్ విదా రోజున సల్పుతుంటారు, మరియు ఆ ఒక్క రోజు నమాజ్‌యే చాలునని భావించుకొంటారు, ఈ విషయంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను ప్రశ్నించగా ఇది పనికిరాని చర్య అని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ఇది అనవసరపు చర్య అని సమాధానం ఇచ్చిరి. మరల ఇలా తెల్పిరి, హజ్రత్ అలి (ర.అ) కాలంలో ఒక వ్యక్తి అసమంజస వేళలో నమాజ్ సల్పుచుండెను, ఏవరో ఒకరు హజ్రత్ అలి (ర.అ) తో మీరు ఎందుకు వారించడం లేదని ప్రశ్నించగా " అ రాయత అల్లజి యన్‌హా అబదన్ ఇజా సల్లా" అనే సూక్తి క్రిందకు వచ్చుననే భయం కలదని వారు సమాదానం ఇచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి, ఒకవేళ ఏవరైన కావాలని సంవత్సరపు నమాజ్‌లన్ని ఒకేసారి చేయుదునని నమాజ్‌లను వదిలినచో అది ఆమోదయోగ్యం కాని చర్య. ఒకవేళ వదిలిన నమాజ్‌లను సిగ్గుతో చదువుచున్నచో చదువుకొనివ్వుము ఇందులో వారించవలసిన అవసరం ఏమున్నది. చివరికి అతను దు:ఆయే కదా చదువునది. అలాంటి వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైయిన గలదు. వారు(అ) మరల ఇలా తెల్పిరి; మీరు వారించినచో ఎక్కడైన మీరు కూడ ఆ సూక్తి పరిదిలోకి వస్తున్నారో లేదో చూసుకొనుము.

ఎవరికైతే ఆదేశం జారిచేయు అధికారం గలదో వారే జాగ్రతను పాటించినపుడు ఈ వ్యక్తి శుభాకాంక్షాలు తెలపినందున ఇంతటి ఉక్రోషంతో భయపెట్టుచున్నాడు, మరియు ఆదేశం జారి చేయుచున్నాడు. ఒకవేళ వారి హృదయములో ఏమైనా ఆలోచనలు యున్నచో నాకు వ్రాయవలసినది. నివారించవలసి యున్నచో నివారించు లేదా జమాఅత్ వ్యవస్థ ద్వారా నివారించు బాధ్యత వర్తమాన ఖలీఫాది. హజ్రత్ మమసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును గ్రహించి, దానిని ఆచరించు అనుగ్రహము అల్లాహ్ మనకు కలిగించుగాక! *(ఆమీన్)*

నమాజుల తదుపరి కొన్ని పార్థివ నమాజ్‌లను చదువించెదను. అందులో రెండు ప్రత్యక్ష పార్థివ నమాజ్‌లు, వారిలో ఒకరు గౌ॥ మహ్మూద సాదీ భర్త కీ॥ శే॥ గౌ॥ ముస్లిహుద్దీన్ సాది గారిది, 22 మార్చి 2016న 94 సంవత్సరాల వయస్సులో వీరు పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. ముస్లిహుద్దీన్ సాది గారు మస్జిద్ ఫజల్‌కు ఇమాంగా బాధ్యతలు నిర్వహించిన అబ్దుర్రహీం దర్ద్ గారి సోధరుడు. ఇచట వారు చాలా కాలం వరకు సేవలు అందించిరి, సాది గారు1965లో పరమపదించిరి. క్రీ॥శే॥ రాలు చాలా సహనంతో 41 సంవత్సరాలు ఒంటరి జీవితం గడిపిరి. వీరి ఒక కుమారుడు మూడవ ఖలీఫా గారి వద్ద అసిస్టెంట్ కార్యదర్శిగా రభ్వాలో విధులు నిర్వహించెను. ఆ కుమారుడు కూడ పరమపదించెను. మరో కుమారుడు జలాలొద్దిన్ అక్బర్ గారు యు-కే లో ఆతిథ్య ఉప

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 28 April 2016 Issue No.8

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-


కార్యదర్శిగా ఇచట సేవలు అందించుచున్నారు. క్రీ॥శే॥ వారికి ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం, అనుబంధము ఉండేది. ప్రచార కార్యక్రమాలు, ఖుర్‌ఆన్ చదవడం, నేర్పించడం వంటి వాటిలో చాలా ఆసక్తి ఉండేది. దు:ఆ చేయడం, సహనం, కృతజ్ఞత వంటి లక్షణాలు వీరిలో గలవు.

గత 6 సంవత్సరాలనుండి చాలా అనారోగ్యమునకు గురి అయినారు. అనారోగ్యంలో కూడ సహనంతో జీవితం గడిపిరి. క్రీ॥శే॥ వస్సియత్ చేసియుండిరి. అల్లాహ్ తాలా వీరి స్థానమును పెంచుగాకా! మరియు వారి సంతానము కూడ ఎల్లప్పుడు విశ్వాసంతో, స్వఛ్చతతో అహ్మదియ్యత్‌తో ఉ ఒండునుగాకా!

రెండవ పార్థివ నమాజ్ నూరొద్దిన్ చిరాఘ్ గారిది. వీరు క్రీ॥శే॥చిరాఘ్ దీన్ ఖాదియాన్ గారి కుమారుడు. వీరు 15 మార్చి 2016న 45 సంవత్సరముల వయస్సులో హృదయచలనం నిలచిపోవడం వలన పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరి స్వస్థలం ఖాదియానే అయినప్పటికి గత 10 సంవత్సరాలుగా యు-కేలోనే నివాసం ఉంటున్నారు. చాలా సాధారణ స్వభావం గలవారు, బాల్యంనుండే పేదరికంను చూసినట్లు, అందుకొరకే వారికి దేవుడు సంపధను ఇచ్చినప్పుడు వారు పిసినారి తనంను చూపకుండ అనేకులకు ఆర్ధిక సహాయం చేసినారని వారి సోదరి వ్రాసిరి. ఒక అహ్మదియేతరుడు కూడ వారు చాలా మంచివారని, దైవదూతల లక్షణం గలవారని పొగుడ్తు వ్రాసిరి. సమయానుకులంగా నమాజ్‌లు సల్పేవారు, ఖిలాఫత్‌తో చాలా అనుబంధము గలదు. జమాఅత్ పెద్దలను గౌరవించే నవయువకుడు, క్రీ॥శే॥ వారి తల్లి, కుటుంబసభ్యులు ఖాదియాన్‌లోనే ఉన్నారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా! మరియు వారి కుటుంబసభ్యులకు సహనం, ఓర్పును ప్రసాధించుగాకా!, ప్రత్యేకించి వారి తల్లికి శాంతిని కల్గించుగాకా!

మూడవ పార్థివ పరోక్ష నమాజ్ గౌ॥ సయ్యదహ్ ముబారకహ్ బేగం గారు భర్త గౌ॥ అబ్దుల్ బారి గారిది. వీరు దార్ బెంగాళికి చెందినవారు. వీరు మార్చి 20 2016న 83 సంవతల్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు బీహారులో జన్మించిరి, వీరి తండ్రి సయ్యద్ మూసా రజా గారు భాగల్‌పూర్ బీహార్‌కు చెందినవారు. రెండవ ఖలీఫా గారి కాలంలో వీరి తండ్రి 15 సంవత్సరాల వయస్సులో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఆ తరువాత వీరి వివాహం అబ్దుల్ భారి గారితో జరిగినది. భారతదేశం విడిపోయినప్పుడు తూర్పు పాకిస్థాన్‌గా పిలువబడే నేటి బంగ్లాదేశ్‌నకు వలస వెళ్ళిరి. ఆ తరువాత 1946లో అబ్దుల్ భారి గారు కూడ రెండవ ఖలీఫా గారి కాలంలో బైఅత్ చేసిరి. ఆ తరువాత బంగ్లాదేశ్ ఏర్పడిన తరువాత వీరు రబ్వాకు వెళ్ళిరి, 20 సంవత్సరాలకు పైబడి వీరి భర్త అయిన భారి గారు వక్ఫే జదీద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ఫజ్లే ఉమర్ హోమియోపతిలో సేవలు అందించిరి. ఇచట వారి కుమారుడు అబ్దుల్ ఖాలిక్ బెంగాళి గారు కూడ ఉన్నారు, వీరు వీరి కాలనీలో చాలా గుర్తింపు గల వ్యక్తులు, జమాఅత్‌లో కూడ చాలా సేవలు అందించుచున్నారు. అబ్దుల్ భారి గారు తన పిల్లలకు ఉర్దు నేర్పించడం కొరకు వారి శ్రీమతితో సహా రబ్వాకు పంపిరి. బంగ్లాదేశ్‌లో వారు చాలా సంపన్నులు, వారి పనులు చేయుటకు సేవకులు, పని వారు ఉండేవారు, కాని కేవలం పిల్లల విధ్య, క్రమశిక్షణ కోసం వారు చాలా త్యాగం చేసి రబ్వాకు వచ్చిరి. తద్వారా వారు జమాఅత్‌ను గూర్చి పూర్తి వివరములు తెలుసుకోవచ్చునని, మరియు పిల్లలకు ఉర్దు నేర్పించవచ్చునని, ఖిలాఫత్ సమీపంలో ఉండవచ్చునని వారు ఈ త్యాగంను చేసిరి. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచునుగాకా! వారి సంతానంనకు వారి తల్లిదండ్రులు ఏ ఉద్దేశముతో త్యాగాలు చేసిరో ఆ ఉద్దేశములను నెరవేర్చు భాగ్యంను ప్రసాధించునుగాకా! ఈ మూడు పార్థివ అంత్యక్రియ ప్రార్థనలను ఇన్షా అల్లాహ్ తాలా నమాజ్‌ల తదుపరి చదివించెదను.

❀❀❀

(రెండవ పేజి తరువాయి)

దీనికి ఎదురుగా అహ్మదియ్య జమాఅత్ విశ్వాసమేమనగా నిస్సందేహముగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్త ప్రకారము ముహమ్మదీయ సమాజములో మసీహ్ నిశ్చయముగా అవతరింతురు. ఆ అవతరించే మసీహ్ ప్రవక్త అగును. దీనిని మీరు కూడ అంగీకరింతురు. కాని ఆ మసీహ్ ఇస్రాయీల్ సంతతికి చెందినవారు కాక ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజ వ్యక్తి, వారి బానిస అగును. అనుగ్రహము, సత్కారములో ఈసా అలైహిస్సలాంను పోలియుందురు. హ్రజత్ షేఖ్ ముహియుద్దీన్ ఇబ్నె అరబీ రహ్మతుల్లాహు అలైహి కూడ మా అభిప్రాయమును బలపరచుచు ఇట్లనిరి.

وَجَبَ نُزُوْلُهٗ فِیْ اٰخِرِ الزَّمَانِ بِتَعَلُّقِهٖ بِبَدَنٍ اٰخَرَ.

*(తఫ్సీర్ అరాఇసుల్ బయాన్ సంపుటి 1 పుట 262)*

అనగా హ్రజత్ ఈసా అలైహిస్సలాం అంతిమ కాలములో మరొక శరీరము (వ్యక్తిత్వము)తో అవతరించుట అనివార్యము. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అవతరించే దైవ ప్రవక్త అయిన మసీహ్ మౌవూద్ వారి సమాజములో, వారితోనే లబ్ది పొంది రావచ్చును. బయటి నుండి రానే రాలేదు. ఇందులో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ప్రవక్తృత్వ అవమానము కాక వారి సంపూర్ణ ప్రవక్తృత్వ విశిష్టత, వారి పవిత్ర శక్తి లబ్ది నిరూపితమగును. దీనితో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ ముద్ర తొలగిపోదు, వారు అంతిమ ప్రవక్త అనుటలో కూడ తేడా రాదు. ఎందుకనగా ఈ స్థితిలో అసలు, శాశ్వత, శాసన ప్రయోజకుని విధంగా వారే అంతిమ యుందురు. లేనిచో హ్రజత్ ఈసా అలైహిస్సలాం మరల ప్రపంచములో వచ్చినచో ఖత్మె నబువ్వత్ ముద్ర తొలగిపోవును. తద్వారా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవమానము జరుగును.

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) ఈ ముఖ్య విషయమునే ప్రస్తావించుచు ఇట్లనిరి. "ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే ప్రవక్తృత్వ విశిష్టతలన్ని ముగిసినవని నేను ఎంతో నమ్మకము, దావాతో చెప్పుచున్నాను. వారికి వ్యతిరేకంగా ఒక సంస్థను స్థాపించు వ్యక్తి అసత్యుడు, మోసకారి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొకరిని ప్రవక్తగా విశ్వసించుచు వారి ఖత్మె నబువ్వత్‌ను ముక్కలు చేయు వ్యక్తి శాపితుడని నేను స్పష్టముగా తెలుపుచున్నాను. అందుకే అదే ముహమ్మదీయ ప్రవక్తృత్వ ముద్ర లేని వ్యక్తి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తగా వచ్చే ఆస్కారం లేదు. మా వ్యతిరేక ముస్లిములు పొరపాటు పడి ఖత్మె నబువ్వత్‌ను విడిచి ఇస్రాయీలీ ప్రవక్తను ఆకాశము నుండి దింపుచున్నారు. నేను తెలుపునదేమనగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, వారి శాశ్వత ప్రవక్తృత్వ చిన్నపాటి మహిమ ఏమనగా 13 వందల సం॥ల తరువాత కూడ వారి శిక్షణ, బోధనతో మసీహ్ మౌవూద్ వారి సమాజములో అదే ప్రవక్త ృత్వ ముద్రను తీసుకొని వచ్చును. ఇది అవిశ్వాసమైనచో నేను ఈ అవిశ్వాసమును ఆశింతును. కాని వీరి తెలివి చీకటి పాలయ్యెను. ప్రవక్తృత్వ కాంతిలోని ఏ భాగము వీరికి లభించలేదు. కనుక దీనిని అర్థము చేసుకోలేరు. దీనిని అవిశ్వాసమని నిర్ణయించుచున్నారు. వాస్తవానికి దీనితో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టత, వారి జీవిత సాక్ష్యము లభించును."

*(అల్‌హకమ్: 10 జూన్ 1905 : పుట 2)*

( మిగిలితా భాగం రాభోవు సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadian, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz